www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 29 ఆగస్టు 2025

5

తూర్పుగోదావరి

జిల్లాలో 29.1 ఎంఎం వర్షపాతం నమోదు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

జిల్లావ్యాప్తంగా 29.1 ఎంఎం వర్ష పాతం నమోదైంది. గురువారం మధ్యాహ్నం నుంచి వర్షం తగ్గుముఖం పట్టడంతో అన్నదాతలకు ఊరట లభించింది. బుధవారం ఉదయం 8.30 గంటల నుంచి గురువారం ఉదయం 8.30 గంటల వరకూ నమోదైన వివరాలు ఇలా ఉన్నాయి. రాజమహేంద్రవరం డివిజన్ పరిధిలో అత్యధికంగా రాజమహేంద్రవరం అర్బన్‌లో 61.2 ఎంఎం వర్షపాతం నమోదైంది. అత్యల్పంగా గోకవరం మండలంలో 8.8 ఎంఎం వర్షపాతం నమోదైంది. కొవ్వూరు రెవెన్యూ డివిజన్ పరిధిలో అత్యధికంగా గోపాలపురం మండలంలో 60.6 ఎంఎం వర్షపాతం నమోదైంది. కొవ్వూరు మండలంలో అత్యల్పంగా 9.8 ఎంఎం వర్షపాతం నమోదైంది.

యూరియా కొరత.. రైతు కలత..

- ఖరీఫ్‌కు 30 శాతం కోత విధించిన కేంద్రం
- జిల్లాకు రావల్సింది 26,464 వేల మెట్రిక్ టన్నులు
- ఉన్న యూరియా 2405 మెట్రిక్ టన్నులు
- సామాన్య, మధ్య తరగతి రైతులకు దూరం

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

జిల్లా రైతాంగానికి యూరియా కొరత గోరుచుట్టుపై రోకలి పోటులా మారింది. డిమాండ్‌కు తగ్గట్టు యూరియా సరఫరా చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైంది. సేంద్రియ సాగు ప్రోత్సాహం పేరుతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సబ్సిడీ యూరియా 30 శాతం కోత విధించిన విషయం విదితమే. ఈ ఖరీఫ్ సాగుకు యూరియాతో పాటు ఇతర కాంప్లెక్స్ ఎరువులు సెప్టెంబరు నాటికి 65 వేల మెట్రిక్ టన్నుల అవసరం కాగా కేంద్ర ప్రభుత్వం 30 శాతం కోత విధించింది. ఈ నేపథ్యంలో ఇప్పటికే విడుదలైన యూరియా రైతులకు విక్రయించినట్టు డీలర్లు చెబుతున్నారు. జిల్లావ్యాప్తంగా ఈ సీజన్‌లో 2.07 లక్షల ఎకరాల్లో రైతులు వరి సాగు చేస్తున్నారు. ప్రస్తుత సీజన్‌కు అక్షరాలా 26,464 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమని అధికారుల గణాంకాలు చెబుతున్నాయి. జిల్లాలో 18,588 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు పంపిణీ చేశారు. ప్రస్తుతం 2,405 మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే నిల్వలు ఉన్నాయి. ప్రస్తుతం తక్షణ అవసరాలకు మరో 5 వేల మెట్రిక్ టన్నులు అవసరం అని అధికారులు అంచనా వేశారు. మరోవైపు వ్యాపారులు యూరియాతో పాటు ఇతర కాంప్లెక్స్ ఎరువులు కలిపి తీసుకోవాలని చెప్పటంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ప్రస్తుతం జిల్లాలో డిమాండ్‌కు తగినట్టు యూరియా కోటా విడుదల చేయకపోవటమే ప్రస్తుత కొరతకు కారణమని స్పష్టమవుతోంది. జిల్లాలో ఎరువుల కొరత లేదంటూ అధికార యంత్రాంగం చెప్పడం గమనార్హం.

జిల్లావ్యాప్తంగా 277 కేంద్రాల్లో ఎరువులు

సాధారణంగా మార్కెట్లో ఒకటి కొంటే మరొకటి ఉచితం అంటూ ప్రచారం చేస్తుంటారు. తమ సరుకు అమ్ముకోవడానికి వ్యాపారులు ఈ వ్యూహాన్ని అమలు చేస్తుంటారు. ఎరువుల వ్యాపారులు ఒకడుగు ముందుకు వేసి ఒక ఎరువు కొంటే ఇంకొకటి తప్పనిసరిగా కావాలనే నిబంధన విధిస్తున్నారు అవసరం లేకున్నా వాటిని తీసుకోవడం రైతులకు అదనపు భారంగా మారింది. జిల్లాలో కొవ్వూరు డివిజన్‌లో నిడదవోలు, కొవ్వూరు, నల్లజర్ల, పెరవలి, ఉండ్రాజవరం, రాజమహేంద్రవరం డివిజన్‌లో రాజ మహేంద్రవరం, రాజానగరం, కడియం తదితర మండలాల్లో అత్యధిక ఎరువుల దుకాణాలు ఉన్నాయి. జిల్లావ్యాప్తంగా సుమారు 277 కేంద్రాల్లో ఎరువుల విక్రయాలు సాగుతున్నాయి. వీటిలో లైసెన్సు పొందిన వ్యాపారులు 170 మంది కాగా మిగిలిన 107 కేంద్రాల్లో సొసైటీల ద్వారా విక్రయాలు జరుగుతున్నాయి. అదనంగా మరో 3 హోల్‌సేల్ కేంద్రాలు ఉన్నాయి. హోల్‌సేల్ డీలర్లకు ఆఫీసులు మాత్రమే ఉంటాయి. హోల్‌సేల్ వ్యాపారులకు కేటాయిస్తున్న ఎరువులు జిల్లా పరిధిలోనే రిటైల్ డీలర్లకు వెళ్తున్నాయా అనే దానిపై పర్యవేక్షణ కొరవడింది. దీనికి అవకాశంగా తీసుకుని ఇతర జిల్లాలకు ఎగుమతులు చేస్తున్నారనే ఆరోపణలు విన్పిస్తున్నాయి.

సీతానగరంలో యూరియా కోసం పడిగాపులు పడుతున్న రైతులు

యూరియా కొనుగోలుకు లింకులు

ప్రైవేట్ వ్యాపారులు రసాయన ఎరువుల కొనుగోలుకు ఇతర ఉత్పత్తులు లింక్ పెడుతున్నారు. డిఎపి, యూరియా కాంప్లెక్స్ ఎరువులు కొనాలని వెళితే అవసరం లేని వాటిని లింక్ పెట్టి విక్రయిస్తున్నారు. ఒక ప్రముఖ కంపెనీకి చెందిన ఎరువులు కావాలంటే మరొక కంపెనీకి చెందిన 15-15-15, 10-26-26, 22-00-11, 14-35-14, అదే విధంగా 17-17-17,20-20-00-13, 20-20-00, 19-19-19 వంటివి కొనాలని చెబుతున్నారు. డిఎపి 50 కిలోల బస్తా రూ.1350 కాగా లింక్ ఎరువులు వద్దంటే, అదే బస్తా రూ.1400 నుంచి రూ.1450 వరకూ విక్రయిస్తున్నారు. కొంతమంది డీలర్లు బయోలు లింక్ పెడుతున్నారు. మరికొందరు లిక్విడ్ మందులు రైతులకు అంటగడుతున్నారు. మొత్తంగా ఇతర ఉత్పత్తులు తీసుకుంటేనే ఎరువులు ఇస్తామనే షరతు విధిస్తున్నారు. ఒకటి కావాలంటే మరొకటి తప్పనిసరిగా కొనుగోలు చేయాలంటూ షరతులు విధించటంతో రైతులకు అయోమయ పరిస్థితి నెలకొంటుంది.

నోటీసులపై అప్పీల్ వరకూ పింఛన్ల అందజేత

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

ఎన్టీఆర్ భరోసా పింఛను అర్హత నోటీసులు అందుకున్న వారు సంబంధిత ఎంపిడిఒ కార్యాలయంలో అప్పీలు సమర్పించుకునే అవకాశం ఇంకా ఉందని, ఇప్పటికే అప్పీలు చేసుకున్న వారికి తుది నిర్ణయం పొందే వరకు పింఛన్లు ఎటువంటి అంతరాయం లేకుండా యధాతథంగా కొనసాగుతాయని కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ గురువారం అమరావతి నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఇతర అధికారులు బొమ్మూరు కలెక్టరేట్ నుండి పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పింఛను అర్హత నోటీసులు అందుకున్న వారు మండల అభివృద్ధి కార్యాలయాల్లో అప్పీలు చేసుకుంటే తుది నిర్ణయం వచ్చే వరకు పింఛన్ల చెల్లింపులో ఎలాంటి అంతరాయం ఉండదని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా భూగర్భ జలాల పునరుద్ధరణ కోసం పైకప్పు వర్షపు నీటి సేకరణ వ్యవస్థలు, చెరువుల పునరుద్ధరణ, చెక్‌డ్యామ్‌లు, రీచార్జ్ పిట్‌లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రైతు సేవా కేంద్రాల ద్వారా అర్హులైన రైతులకు యూరియా సరఫరా చేయడం, పిఎం కుసుమ్ పథకంలో 10 మెగావాట్ల సామర్థ్యం గల సౌర విద్యుత్ ప్లాంట్ల కోసం అవసరమైన భూమిని గుర్తించి త్వరితగతిన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ చిన్నరాముడు, డిఆర్ఒ సీతారామమూర్తి, సిపిఒ అప్పలకొండ, డ్వామా పీడీ నాగమహేశ్వరరావు, జిల్లా వ్యవసాయ అధికారి మాధవరావు, డిఆర్‌డిఎ పీడీ మూర్తి, సర్వే ఎడి బి.లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి

పుష్కరాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

ప్రజాశక్తి -కొవ్వూరు

రానున్న గోదావరి పుష్కరాలకు పట్టణంలో చేపట్టాల్సిన పనులకు సంబంధించి ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులకు ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు సూచించారు. గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ భావన రత్నకుమారి అధ్యక్షతన మున్సిపాలిటీ సాధారణ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, పారిశుధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు ఆయన సూచించారు. పారిశుధ్య నిర్వహణపై అత్యధికంగా ఫిర్యాదులు అందుతున్న నేపథ్యంలో పారిశుధ్యం మెరుగు పరిచేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. 9వ వార్డు కౌన్సిలర్ పిల్లలమర్రి మురళీకృష్ణ మాట్లాడుతూ ఖాళీ స్థలాల్లో తుప్పలు పెరిగిపోవడం వల్ల పరిసర ప్రాంత వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. విష సర్పాల బెడద అధికమవడంతో పరిసర ప్రాంత వాసులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఖాళీ స్థలాలను తక్షణమే శుభ్రం చేయించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. టిడిపి ఫ్లోర్ లీడర్ సూరపనేని చిన్ని మాట్లాడుతూ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పట్టణంలో మౌలిక సదుపాయాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. 22వ వార్డు కౌన్సిలర్ పెట్టమని రమేష్ మాట్లాడుతూ పట్టణంలో పారిశుధ్యం అధ్వానంగా తయారైందని వీధి దీపాలు సక్రమంగా వెలగడం లేదని ఆరోపించారు. పలమార్లు ఫిర్యాదు చేస్తున్నప్పటికీ సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు. ఏడవ వార్డు కౌన్సిలర్ పి నీలిమ పారిశుధ్యం మెరుగుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కమిషనర్ జి.సందీప్, వైస్ చైర్మన్లు మన్నే పద్మ, గండోతు అంజలీదేవి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ వెంకటేశ్వరరావు

పంచాయతీకి శాశ్వత కార్యదర్శిని నియమించాలి

ప్రజాశక్తి -కడియం

మండలంలోని కడియపులంక పంచాయతీకి పూర్తి స్థాయి బాధ్యతలు నిర్వర్తించేలా కార్యదర్శిని నియమించాలని, ఐదేళ్లుగా శాశ్వత కార్యదర్శి లేక గ్రామాభివృద్ధి కుంటుపడుతోందని. పంచాయతీ వార్డు సభ్యుడు బొరుసు సుబ్రహ్మణ్యం అన్నారు. 2021 నుంచి ఇప్పటివరకు ఇద్దరు లేక ముగ్గురు ఇన్‌ఛార్జి కార్యదర్శులను మారుస్తూ, కాలయాపన చేస్తున్నారని తెలిపారు. ఇప్పటివరకు శిరీష, రాజశేఖర్, విజయరాజు, వెంకటలక్ష్మి, శ్రీనివాసరెడ్డి, సుస్మిత జోన్స్, శ్రీనివాసరావు పంచాయతీ ఇన్‌ఛార్జి కార్యదర్శులుగా పని చేశారన్నారు. పంచాయతీ పనులు చేపట్టాలన్నా, వాటి పురోగతి సాధించాలన్నా శాశ్వత పంచాయతీ కార్యదర్శిని నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం తక్షణమే గ్రామాభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి సెక్రటరీని నియమించాలని ఆయన కోరారు.

వైసిపి ఎస్‌సి సెల్ ప్రతినిధిగా ఏడుకొండలు

గోకవరం : వైసిపి ఎస్‌సి సెల్ స్పోక్స్ పెర్సన్‌గా గుల్లా ఏడుకొండలు నియమితులయ్యారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి, తోట నరసింహం, రాష్ట్ర యువత విభాగ ప్రధాన కార్యదర్శి తోట రామ్‌జీ సిఫార్సుతో తనను ఎంపిక చేసినట్టు ఏడుకొండలు తెలిపారు. ఏడుకొండలు ఎంపికపై మండలంలో పలువురు నాయకులు, కార్యకర్తలు అభినందించారు.

చలో విజయవాడ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి -తాళ్లపూడి

ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని కోరుతూ సిపిఎస్ ఉద్యోగులు సెప్టెంబర్ 1న జరప తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమంలో ప్రతి ఉద్యోగి పాల్గొని జయప్రదం చేయాలని ఎపిసిపిఎస్ ఇఎ సభ్యులు బారణాల శంకర్రావు పిలుపు ఇచ్చారు. మండలంలోని ఏకేశ్వరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చలో విజయవాడ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను గురువారం సిపిఎస్ ఉద్యోగులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఇంతవరకూ అమలు చేయలేదన్నారు.ఈ కార్యక్రమంలో సభ్యులు డి.రాము, ఈ వెంకటరమణ పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్‌కు శంకుస్థాపన

ప్రజాశక్తి -గోపాలపురం

పేద ప్రజల ఆకలి తీర్చడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని గోపాలపురం ఎంఎల్ఎ మద్దిపాటి వెంకటరాజు అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ సముదాయాల ఆవరణంలో రూ.61 లక్షలతో అన్న క్యాంటీన్ నిర్మాణానికి ఎంఎల్ఎ వెంకటరాజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మద్దిపాటి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. గతంలో అన్న క్యాంటీన్ల ద్వారా ఎంతోమంది నిరుపేదలు, కార్మికులు, విద్యార్థులు తక్కువ ధరకే నాణ్యమైన ఆహారాన్ని పొందేవారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీల్లో భాగంగా అన్న క్యాంటీన్లను తిరిగి అందుబాటులోకి తెస్తున్నట్లు చెప్పారు.

విద్యుత్ భారాలపై సిపిఎం నిరసన

విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా సిపిఎం ఆధ్వర్యాన పలుచోట్ల గురువారం ప్రతిజ్ఞా దినం నిర్వహించారు. విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో భారాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాటం చేయాలని పిలుపు ఇచ్చారు.

ప్రజాశక్తి -యంత్రాంగం

రాజమహేంద్రవరం విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా స్థానిక శ్యామలా సెంటర్‌లో వామపక్షాల ఆధ్వర్యంలో గురువారం ప్రతిజ్ఞా దినం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్ మాట్లాడుతూ 25 ఏళ్ల క్రితం 2000లో విద్యుత్ రంగంలో ప్రయివేటీకరణ విధానాలు, చంద్రబాబు ప్రభుత్వ ప్రపంచ బ్యాంకు సంస్కరణలకు వ్యతిరేకంగా మూడు నెలల పాటు రాష్ట్రంలో ఎర్రజెండా నాయకత్వంలో పెద్ద ఎత్తున పోరాటం సాగిందన్నారు. రాష్ట్ర నలుమూలల నుంచీ మొత్తం ప్రజల రోడ్లమీద ఎర్రజెండా అండతో పోరాటం నిర్వహించారని, 2000లో చలో హైదరాబాద్ పిలుపులో భాగంగా బషీర్‌బాగ్‌లో ఆనాటి ప్రభుత్వం అత్యంత నిరంకుశంగా ధమనకాండ జరిపిందన్నారు. పోలీసుల కాల్పుల్లో అక్కడే ఇద్దరు చనిపోగా మరొకరు ఆసుపత్రిలో మరణించారని తెలిపారు. అమరవీరులు ప్రాణాలు అర్పించిన ఆ ఉద్యమం రాష్ట్ర దిశ, దశ నిర్ణయించిందన్నారు. ఆ పోరాట ఫలితంగా రాష్ట్రంలో ప్రపంచం బ్యాంక్ సంస్కరణలు 15 ఏళ్ల వెనక్కి తగ్గాయన్నారు. గత ప్రభుత్వం, ఇప్పుడు ఉన్న ప్రభుత్వం రెండూ విద్యుత్ రంగం ప్రవేట్‌కు పని చేశాయన్నారు. నరేంద్ర మోడీ, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం స్మార్ట్ మీటర్ తీసుకొస్తే, ఆ విధానాన్ని చంద్రబాబు ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. స్మార్ట్ మీటర్స్ రద్దు చేసే వరకూ ప్రజలు పోరాటం చేయాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.పవన్, జె.రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు బి.పూర్ణిమ రాజు, ఎస్ఎస్.మూర్తి, కె.రామకృష్ణ, సిపిఐ రాజమండ్రి టౌన్ సెక్రటరీ వి.కొండలరావు, నాయకులు చప్ప రమణ, పి.లావణ్య, కె.శ్రీనివాస్, త్రిమూర్తులు, జ్యోతిరాజు, నాగేశ్వరావు, న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు సిహెచ్.వెంకటేశ్వర్లు, భాను ప్రసాద్, పథ్వి పాల్గొన్నారు.

దేవరపల్లి విద్యుత్ ఉద్యమ అమరవీరుల స్ఫూర్తితో మరోఉద్యమానికి ప్రజల సిద్ధం కావాలని సిపిఎం నాయకుడు ఎస్.భగత్ పిలుపునిచ్చారు. దేవరపల్లి బస్టాండ్ వద్ద విద్యుత్ ఉద్యమ అమరవీరుల ప్రతిజ్ఞ దినంలో విద్యుత్ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కె.రత్నాజీ, ఉండవల్లి కృష్ణారావు, అయినపర్తి శ్రీనివాసరావు, చాపల నీలంకరి వెంకటేశు, అడపా సూర్యారావు, ఆచంట సుభాష్‌చంద్రబోస్, ఎండి మున్నా, కొల్లూరు వెంకటరత్నం, టి.అనిల్‌కుమార్ పి.వేములయ్య, బొంతా బ్రహ్మయ్య పాల్గొన్నారు.

నిడదవోలు గణపతి సెంటర్లో ప్రతిజ్ఞ దినం నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జువ్వల రాంబాబు మాట్లాడారు. కూటమి ప్రభుత్వం విద్యుత్ భారాలతో స్మార్ట్ మీటర్లు బిగిస్తూ చారిత్రక పొరపాటు చేస్తుందని విమర్శించారు. సిపిఎం నాయకులు ఎం. సుందరబాబు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గంటి కృష్ణ, జి.డానియల్, మిరియాల ధనరాజు, గారపాటి ప్రసన్న కృష్ణ, డి.మంగరాజు, అప్పారావు, మౌళి సత్యనారాయణ, జిలానీ తదితరులు పాల్గొన్నారు.

కొవ్వూరు సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎం.సుందర బాబు ఆధ్వర్యాన అల్లూరి విగ్రహం సెంటర్‌లో ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. సిపిఎం నాయకులు పడాల గంగాధర్ రావు, దగ్గు అశోక్, కె.వీరబాబు, వై.ఈశ్వరరావు పి.జగన్నాథం, అప్పలనాయుడు, ఎ.రాంబాబు పాల్గొన్నారు.

రాజమహేంద్రవరంలో నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు అరుణ్, తదితరులు

నిడదవోలులో..

దేవరపల్లిలో..

కొవ్వూరులో..

కార్టూ'నిజం'



సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం రూరల్, కడియం

పలువురు బాధితులకు రూరల్ ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్య చౌదరి గురువారం సిఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. 13 మంది లబ్ధిదారులకు రూ.21,34,680 చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఆ సందర్భంగా ఎంఎల్ఎ గోరంట్ల మాట్లాడుతూ విద్య, వైద్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తూ, పేదవాడి ఆరోగ్య రక్షణే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం నూతన విధానాలను అవలంబిస్తోందన్నారు. నియోజకవర్గంలో నాయకులు, కార్యకర్తలు సిఫార్సు చేసిన మెడికల్ బిల్లులను, సిఎం సహాయ నిధికి సిఫార్సు చేసి వీలైనంత తొందరగా వారికి ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తున్నానని తెలిపారు. రాష్ట్రంలో అనేకమంది పేదల ప్రాణాలు కాపాడేందుకు, ముఖ్యమంత్రి చంద్రబాబు దాతృత్వంతో రూ.కోట్ల నిధులను సహాయనిధి ద్వారా అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పండూరి అప్పారావు, పుక్కళ్ల రాజు, అంబటి శ్రీను, దేవల్ల రాంబాబు, వట్టికూటి దత్తుడు సావాడ శ్రీనివాస్ రెడ్డి, ఆళ్ల ఆనందరావు, ఎర్రమోతు ధర్మరాజు, బత్తిని ఏడుకొండలు, నాల రమేష్, దొడ్డి బాబ్జి, సింగవరపు సత్యనారాయణ, సుబ్బాయమ్మ, వరగోగుల వెంకటేశ్వరరావు, నిచ్చిన కోళ్ళ సత్తిబాబు, ఎంఎస్ఆర్ శ్రీను, చౌడాడ లాజర్ తదితరులు పాల్గొన్నారు.

కడియం కడియపుసావరం, కడియం, మాధవరాయుడుపాలెం, మురమండ, వీరవరం గ్రామాలకు చెందిన పలువురికి సిఎం సహాయనిధి చెక్కులను ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్య చౌదరి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య, వైద్యానికి ప్రాధాన్యతనిస్తూ, పేదవాడి ఆరోగ్య రక్షణే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో దేవళ్ల రాంబాబు, వట్టికూటి దత్తుడు, వరగోగుల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కడియంలో చెక్కులు అందజేస్తున్న ఎంఎల్ఎ గోరంట్ల

సర్వేను పరిశీలిస్తున్న డిఎల్‌పిఒ నాగలత

స్వమిత్వ సర్వే తనిఖీల్లో డిఎల్‌పిఒ

ప్రజాశక్తి - సీతానగరం

డివిజనల్ పంచాయతీ అధికారి నాగలత సీతానగరం మండలం, చినకొండేపూడి గ్రామంలో స్వమిత్వ సర్వేను గురువారం తనిఖీ చేశారు. మండల వ్యాప్తంగా సర్వే పురోగతి గురించి ఇఒపిఆర్‌డి మూర్తిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ తనిఖీలో డిఎల్‌పిఒ నాగలత గ్రామంలో సర్వే తీరును పరిశీలించి, దాని నాణ్యత, వేగంపై ఆరా తీశారు. ప్రజలకు ఈ సర్వే వల్ల కలిగే ప్రయోజనాలు, ఎదురవుతున్న సమస్యలపై కూడా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేసి, సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ భారతి పాల్గొన్నారు.

రోగులకు ప్రశాంత జీవనమే లక్ష్యం

ప్రజాశక్తి -కొవ్వూరు

దీర్ఘకాలిక రోగాలతో బాధపడు తున్న వారికి ఆశ్రయం కల్పించి వారికి వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా తమ ఫౌండేషన్ పని చేస్తుందని ఆశ్రయ ఫౌండేషన్ ట్రస్టీలు మాధుర విజయ్ కుమార్, పల్లవి పేర్కొన్నారు. కొవ్వూరులో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. క్యాన్సర్‌తో బాధ పడుతున్న వారికి తమ ఫౌండేషన్‌లో ఉచితంగా ఆశ్రమం కల్పించి, వైద్య సేవలు అందిస్తామన్నారు. పక్షవాతం గుండెపోటు ఇతర దీర్ఘకాలిక రోగాలతో బాధ పడుతున్న వారికి సైతం జీవితంలో ఆఖరి దశలో ఉన్న వారికి ప్రశాంత జీవనం కల్పించడమే లక్ష్యంగా తమ ఆశ్రమం పని చేస్తుందన్నారు. దీర్ఘకాలిక రోగులకు సేవలందించేందుకు తమ ట్రస్ట్‌కు డొనేషన్ రూపంలో కొంత విరాళం తీసుకుంటామన్నారు. సంస్థ నిర్వహణకు దాతల సహాయ సహకారాలు తీసుకోనున్నట్లు ఆమె తెలిపారు. రోగులకు తమ ట్రస్టు ద్వారా ఉచిత సేవలు అందిస్తున్నామన్నారు. వారికి పోషణ నిర్వహణకు కొంత మొత్తంలో సొమ్ము తీసుకుంటామన్నారు.

సైబర్ నేరాలపై అంగన్‌వాడీలకు అవగాహన

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని విజయవాడకు చెందిన డాన్ బాస్కో నవజీవన బాల భవన్ స్వచ్ఛంద సేవా సంస్థ క్లస్టర్ కోఆర్డినేటర్ శ్రీతేజ అన్నారు. గురువారం స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఆ సంస్థ ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, వాటిపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించే కార్యక్రమంలో సైబర్ కేటుగాళ్లు లక్కీ డ్రా, ఉచిత రీఛార్జ్, గిఫ్ట్ కూపన్లు వంటి తదితర ఉచిత డబ్బును పొందే మార్గాలను ఆశ చూపి, మన బ్యాంకులో డబ్బును కొల్ల గొడుతున్నారన్నారు. సైబర్ నేరాలు జరిగినప్పుడు వెంటనే స్పందించి, నేరం జరిగిన గంటలోపే 1930 నెంబర్‌కు కాల్ చేస్తే బాధితులకు న్యాయం జరుగుతుందన్నారు. అపరిచిత వ్యక్తులతో ఫోన్ కాల్‌కు దూరంగా ఉండాలని, బ్యాంకు ఎంప్లాయ్, లేదా ప్రభుత్వ ఉద్యోగులమని వచ్చే ఫోన్ కాల్స్ నుండి జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ ఆషా రోహిణి, సూపర్వైజర్ సరస్వతి, అంగరన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

కోడిపందేలపై పోలీసుల దాడి

ప్రజాశక్తి - రామచంద్రపురం

కె.గంగవరం మండలం కుడుపూరులో కోడిపందేల శిబిరంపై పోలీసులు గురువారం దాడి చేశారు. స్థానిక ఎంపిటిసి సభ్యుడు నందికోళ్ల నాగేంద్రతో పాటు మరో నలుగురిని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రెండు కోడి పుంజులు, నాలుగు కోడి కత్తులు, రూ.5200 నగదు స్వాధీనం చేసుకున్నారు. దీనిపై కేసు నమోదు చేసి కె.గంగవరం ఎస్ఐ జానీ బాషా దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తి గల్లంతుపై కేసు నమోదు

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

గోదావరిలో వ్యక్తి గల్లంతైన ఘటనపై పోలీసులు గురువారం కేసు నమోదుచేశారు. వివరాలుఇ వి.. కేదార్లంక గ్రామ పంచాయితీ శివారు వీధివారి లంకకు చెందిన పల్లి చిట్టియ్య (65) తాతపూడి లంకకు బుధవారం వెళ్లి తిరిగి రాలేదు. గోదావరిలో పడి గల్లంతై ఉండవచ్చని కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేశారు. దీంతో కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు గురువారం పోలీసులు కేసు నమోదు చేశారు. గల్లంతైన వ్యక్తి కోసం నదిలో ఎస్‌డిఆర్ఎఫ్ టీంతో కలిసి రెవిన్యూ, పోలీసులు, ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. ఆచూకీ తెలిసిన వారు అంగర ఎస్ఐ సెల్ నంబర్ 94409 00770, మండపేట సిఐ సెల్ నెంబర్ 9440796537 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు.

చైన్‌స్నాచింగ్ నేరస్తుల అరెస్టు

ప్రజాశక్తి - రాజోలు

ఆరు వరుస చైన్‌స్నాచింగ్‌లకు పాల్పడిన అంతర జిల్లా నేరస్తులను పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ. 17.30 లక్షల విలువజేసే 171 గ్రాముల బంగారం, 100 గ్రాముల వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. స్థానిక సిఐ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. భీమవరానికి చెందిన పొలిశెట్టి పాండు రంగారావు, ఏలురు జిల్లా కలిదిండికి చెందిన లంక మురళీకృష్ణలు భీమవరంలో టిఫిన్ సెంటర్ నడుపుతున్నారు. అదే హోటల్లో లంక మురళీకృష్ణ పనిచేస్తూ ఇద్దరు కలిసి పేకాట, క్రికెట్ బెట్టింగ్లలను అలవాటు పడ్డారు. ఆర్థిక ఇబ్బందులతో సులభంగా డబ్బు సంపాదించాలనే లక్ష్యంతో చైన్ స్నాచింగ్, దొంగతనాలు చేయడం మొదలెట్టారు. పాండు రంగారావుపై ఆరు దొంగతనాల కేసులు ఉన్నాయి. అంబేద్కర్ కోనసిమ జిల్లాతో పాటు ఏలూరు జిల్లాలో దొంగతనాలకు పాల్పడుతున్నారు. పోలీసులు వారిపై నిఘా పెట్టి రాజోలు మండపం శివకోడు వై.జంక్షన్ వద్ద వీరు సంచరిస్తున్నట్టు వచ్చిన సమాచారంతో పోలీసులు అరెస్టు చేసినట్లు తెలిపారు.

వేర్వేరు సంఘటనల్లో ముగ్గురు మృతి

ప్రజాశక్తి - సామర్లకోట

మండలానికి చెందిన ముగ్గురు వేర్వేరు కారణాలతో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వారి ఆరోగ్యం క్షీణించి గురువారం మృతి చెందారు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం..మండలంలోని జి.మెడపాడు గ్రామంలో ప్లాస్టిక్ ఫ్యాక్టరీ సమీపంలో నివాసముంటున్న బీహార్‌కు చెందిన వివాహిత రుక్మిణి కుమారి(19)ని పాముకాటుకు గురైంది. దీంతో ఆమెను చికిత్స నిమిత్తం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆమె ఆరోగ్యం క్షీణించి గురువారం మృతి చెందింది. అలాగే సామర్లకోట భాస్కర్‌నగర్ కాలనీకి చెందిన చంద్రగిరి శ్రీను ఈనెల 26న పురుగుల మందు తాగి తీవ్ర స్వస్థతకు గురయ్యాడు. కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆరోగ్యం విషమించి గురువారం మృతి చెందాడు. అలాగే మండలంలోని పెద్ద బ్రహ్మదేవుని గ్రామానికి చెందిన రంగనాథం రమణ(49) అనారోగ్య బాధలు తాళలేక పురుగుల మందు తాగాడు. అతనని కాకినాడ జిజిహెచ్‌లో చికిత్స పొందుతూ ఆరోగ్యం విషమించడంతో గురువారం మృతి చెందాడు. కేసులు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

దాడిలో గాయపడిన తండ్రి మృతి

ప్రజాశక్తి - ఉంగ్రాజవరం

మద్యం సేవించేందుకు డబ్బులు ఇవ్వలేదని కన్నతండ్రిపై కుమారుడు దాడి చేసిన సంఘటనలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి బుధవారం రాత్రి మృతి చెందాడు. గ్రామానికి చెందిన కొల్లి కష్ణ (65) ఉపాధి హామీ పథకంలో కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఆయనకు ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. తండ్రి సంపాదించిన కూలి డబ్బులు మద్యం తాగేందుకు తనకు ఇవ్వడం లేదని కుమారుడు సుధాకర్ తండ్రి తలపై కర్రతో దాడి చేయడంతో కృష్ణ గాయపడ్డాడు. ఆయనను ఏలూరు ప్రభుత్వాసుపత్రితో చేర్పించడగా బుధవారం రాత్రి మరణించాడు. చిన్న కుమారుడు కొల్లి నాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

విద్యుదాఘాతంతో లైన్‌మ్యాన్ మృతి

ప్రజాశక్తి - పెద్దాపురం

విద్యుదాఘాతానికి గురై జూనియర్ లైన్‌మెన్ ఆరుమిల్లి రామకృష్ణ(31) మృతి చెందగా, సిబ్బంది యాళ్ల చిన్నిబాబు తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక పాశీల వారి వీధిలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు లైన్‌మెన్‌తో పాటు, మరో ఇద్దరు సిబ్బంది మరమ్మతులు చేస్తున్నారు. ఒకరు కింద ఉండగా, లైన్‌మెన్ రామకృష్ణ, సిబ్బంది చిన్నిబాబు పైన ఉన్నారు. మరమ్మతు పనులు ప్రారంభానికి ముందు ఎబి స్విచ్ ఆపి పనులు ప్రారంభించారు. ఎబి స్విచ్ మూడింటిలో ఒకటి కనెక్షన్ విడివడకపోవటాన్ని గమనించని లైన్‌మెన్ వైర్ పట్టుకోవడంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. పక్కనే ఉన్న మరో ఉద్యోగి చిన్ని బాబు చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి. వెంటనే అతనిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ప్రాథమిక చికిత్స అనంతరం కాకినాడ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని సీఐ విజయ శంకర్ పరిశీలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భార్యను కొట్టిన కేసులో జైలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

భార్యను కొట్టిన కేసులో భర్తకు కాకినాడ స్పెషల్ జెఎఫ్‌సిఎం కోర్టు మెజిస్ట్రేట్ ఎ. నాగమల్లేశ్వరి రెండేళ్లజైలు శిక్ష, రూ.1000 జరిమానాను విధించినట్లు ఎస్ఐ పి.సత్యనారాయణ తెలిపారు. కోరంగి పంచాయతీ పెద్ద బొడ్డు వెంకటాయపాలెం గ్రామానికి చెందిన చెక్కా వీరవేణిని ఆమె భర్త చెక్కా నారాయణరావు మద్యం సేవించడానికి డబ్బులు ఇవ్వలేదని 2019లో తలపై కర్రతో కొట్టాడు. ఈ కేసులో ముద్దాయికి గురువారం శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చారని తెలిపారు.

భారీ వర్షాలతో వ్యాపారులకు ఇక్కట్లు

వెలవెల బోయిన మార్కెట్లు

ప్రజాశక్తి - రామచంద్రపురం

గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మార్కెట్‌లో వ్యాపారులు తీవ్ర నష్టాలకు గురయ్యారు. వినాయక చవితి సందర్భంగా భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టిన వ్యాపారులు తీవ్రంగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చవితి ముందు రోజు భారీగా అమ్మకాలు ఉంటాయని అంచనా వేసిన వ్యాపారులు పెద్ద ఎత్తున ముడి సరుకులను కొనుగోలు చేశారు. దీంతోపాటు మార్కెట్లో యాపిల్స్, బత్తాయిలు, నారింజ వంటి పళ్లను పెద్ద ఎత్తున కొనుగోలు చేశారు. అల్పపీడన ప్రభావంతో పాటు నెలాఖరు రోజులు కావడంతో అటు ప్రజలు, ఇటు ఉద్యోగులు జీతాలు అందక, పింఛన్లు అందేందుకు ఇంకా మరో వారం ఆగాల్సి ఉన్నందున డబ్బుల కొరత ఏర్పడింది. దీనిని తోడు వాతావరణం కూడా అనుకూలించకపోవడంతో మార్కెట్లని ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొన్నాయి. ద్రాక్షారామానికి చెందిన వ్యాపారస్తులు డైలీ వ్యాపారం కాకుండా పండగ సందర్భంగా ఒక్కొక్కరు రూ.70వేల నుంచి రూ.80వేల వేలు వరకు పెట్టుబడులు పెట్టారు. తీరా అమ్మకాలు చూస్తే 50 శాతం కూడా రాకపోవడంతో వారంతా తీవ్ర నిరాశ గురయ్యారు. దినం తోడు కొన్ని పండ్లు ముఖ్యంగా ఎలక్కాయలు వంటివి పాడైపోవడంతో మరింత నష్టం ఏర్పడిందని వ్యాపారస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం చిరు వ్యాపారం నాదుకోవాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

వర్షాభావంతో మార్కెట్లో వెలవెల పోతున్న పండ్ల దుకాణాలు

రూ.40 వేలు నష్టపోయాం

వినాయక చవితికి వర్షాలు రావడంతో వ్యాపారాలు మందగించాయి. తాను పండ్ల వ్యాపారంలో అదనంగా రూ.80 వేలు కొనుగోలు చేశాయి. అయితే సగం సరుకులు మాత్రమే నష్టం వచ్చిందని వాపోయారు. ప్రభుత్వం చిన్న వ్యాపారులను ఆదుకోవాలని పద్ధతి కోరుతున్నారు.

-కొప్పిశెట్టి పద్దరాజు, పండ్ల వ్యాపారం ,ద్రాక్షారామం

చిరు వ్యాపారులకు తీవ్ర నష్టం

భారీ వర్షాలతో పండ్ల వ్యాపారులు నష్టాలు వచ్చాయి. వర్షం రావడంతో సరుకులు కొనుగోలు చేసేందుకు గ్రామీణ ప్రాంతాల నుంచి ఎవరూ రాలేదు. దీనివల్ల రూ రూ.30వేలు నష్టం వచ్చింది అన్నారు. తాను రూ.70వేలు పెట్టుబడి పెట్టాను. తమను ప్రభుత్వం ఆదుకోవాలి.

–పోలిశెట్టి పెద్దరాజు, పండ్ల వ్యాపారి ద్రాక్షారామం

సంధిపూడి జడ్‌పిఉన్నత పాఠశాలలో విజేతలతో కృష్ణశ్రీ, ఎంఇఒ అప్పాజీ తదితరులు

మాతృభాషతోనే మనుగడ సాధ్యం

ప్రజాశక్తి - ఆలమూరు

మాతృభాష సంరక్షణతోనే తెలుగుజాతి మనుగడ సాధ్యమవుతుందని పలువురు వక్తలు వ్యాఖ్యానించారు. గురువారం మండలంలోని సంధిపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాల మందిరం వ్యవస్థాపక అధ్యక్షులు కృష్ణ శ్రీ ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంఇఒ భమిడిపాటి అప్పాజీ, సర్పంచ్ తోట భవాని, గ్రామ పెద్దలు దొడ్డా సుబ్బారావు తదితరులు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ తెలుగు భాష పట్ల విద్యార్థి దశ నుంచే శ్రద్ధ చూపించాలని విద్యార్థులకు సూచించారు. రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా నిర్వహించిన కథల పోటీల్లో విజేతలైన 14 మంది విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఎమ్.వి.వి.ఎస్.ఎన్.మూర్తి, ఉపాధ్యాయులు శ్రీనివాస కృష్ణ, ప్రసూన, సత్యవతి, సుజాత, ప్రసాద రాజు, మాధవి, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు. **అమలాపురం రూరల్**: పాలగుమ్మి జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్ ఆర్ట్ ఎడ్యుకేషన్ ఉపాధ్యా యునిగా పనిచేస్తున్న పోలిశెట్టి నరసింహ చంద్రకుమార్ తెలుగు తల్లి, గిడుగు వెంకట రామమూర్తి చిత్రాలను గురువారం వాటర్‌కలర్స్ ఉపయోగించి వేశారు. గిడుగు జయంతి సందర్భంగా తెలుగు భాష రక్షణకు వారు చేసిన సేవలు స్మరించుకుంటూ ఇదే నా చిత్ర నివాళి అంటున్నారు చంద్రకుమార్.ఈ చిత్రం అందర్నీ ఆకట్టుకుంది.

నేడు ధ్యాన్‌చంద్ జయంతి

అమలాపురం రూరల్: పాలగుమ్మి జడ్‌పి ఉన్నత పాఠశాలలో పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్ ఆర్ట్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న పోలిశెట్టి నరసింహ చంద్రకుమార్ మేజర్ ధ్యాన్ చంద్ చిత్రాన్ని అలాగే వివిధ క్రీడాకారుల చిత్రాలను వాటర్ కలర్స్ ఉపయో గించి గురువారం వేశారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని భారత హాకీ క్రీడాకారుడైన మేజర్ ధ్యాన్‌చంద్ జయం తిని పురస్కరించుకుని ఆగస్టు 29న జరుపుకుంటాం. జాతీయ క్రీడా దినోత్సవంను పురస్కరించుకొని మేజర్ ధ్యాన్‌చంద్‌కు ఇదే నా చిత్ర నివాళి అంటున్నారు చంద్రకుమార్. ఈ పెయింటింగ్ అందర్నీ ఆకట్టుకుంది.



ధ్యాన్‌చంద్ చిత్రం

టీచర్ ఉద్యోగాల భర్తీలో అన్యాయం

ప్రజాశక్తి - సీతానగరం

ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీలో మాజీ సైనికులకు అన్యాయం జరుగుఈతోందని సింగవరానికి చెందిన రేలంగి రాజు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో జారీ చేసిన జిఒ ప్రకారం మాజీ సైనికులకు ఖాళీగా ఉన్న పోస్టులను కేటాయించాలని, నాన్–లోకల్ అభ్యర్థుల నుంచి వాటిని తొలగించి స్థానిక అభ్యర్థులకు న్యాయం చేయాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. మాజీ సైనికుడైన అభ్యర్థి టీచర్ రిక్రూట్‌మెంట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. 2010 డిఎస్‌సి మెరిట్ లిస్ట్‌లో ఆయనకు 1,910వ ర్యాంకు వచ్చింది. టీచర్ రిక్రూట్‌మెంట్ కౌన్సెలింగ్‌లో మాత్రం నాన్–లోకల్ అభ్యర్థి రామారావుకు 260వ ర్యాంకు వచ్చినప్పటికీ, నాన్–లోకల్ కోటా కింద పోస్టు దక్కించుకున్నట్టు రాజు తెలిపారు. ఇది నిబంధనలకు విరుద్ధమని, అన్యాయం జరిగిందని వాపోయారు.

భూమి పూజ చేస్తున్న ఎంపి పిల్లి సుభాష్‌చంద్రబోస్

అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ

ప్రజాశక్తి - రామచంద్రపురం

రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ ఎంపీ నిధులతో దంగేరులో అభివద్ధి కార్యక్రమాలకు గురువారం భూమి పూజ చేశారు. సుబ్రహ్మణ్యం గుడి దగ్గర నుంచి ఎరకల రేవు వరకు రోడ్డుకు రూ.15 లక్షలు వ్యయంతో, వాసాల రేవులో రెండు రోడ్లకు రూ.5 లక్షలతో నిర్మించే వాటికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు పంపన నాగమణి, సుబ్బారావు, వైస్ ఎంపిపి నీతు పూడి మధుబాల కొండ, జడ్‌పిటిసి అధ్యక్షులు ఓబులేని శ్రీ వరలక్ష్మి రాజకుమార్, దంగేరు గ్రామ పంచాయతీ ప్రెసిడెంట్ కొప్పిశెట్టి వెంకటరమణ, దంగేరు ఎంపిటిసి సభ్యుడు కొప్పిశెట్టి లక్ష్మణ్, దంగేరు వైస్ ప్రెసిడెంట్ దారా పద్మావతి, మాజీ ఎంపిపి వట్టికుటి రాజశేఖర్, ఎలమంచిలి సత్యనారాయణ,, చీకట్ల గోపాలం సునీత తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ ఆశయ సాధనకు కృషి

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మాజీ ముఖ్యమంత్రి, టిడిపి వ్యవస్థాపకుడు ఎన్‌టిఆర్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర కార్మిక శాఖామంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. వల్లూరులో టిడిపి యువనేత వల్లూరి సాయికుమార్ బాబుచే పునర్నిర్మించిన ఎన్‌టిఆర్ విగ్రహాన్ని రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎంఎల్‌ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు, రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ వేగుళ్ల లీలా కృష్ణతో కలిసి మంత్రి ప్రారంభించారు. అనంతరం పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో వల్లూరు సాయికుమార్, చుండ్రు వర ప్రకాష్, నల్లమిల్లి వీరెడ్డి, చింతపల్లి రామకష్ణ, పువ్వల చిట్టిబాబు, బలవరెడ్డి సత్తిబాబు, నెక్కంటి శ్రీరామ్ జీ,వల్లూరి వీరబాబు, ముత్యాల శ్రీధర్, పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

రైతులకు మెరుగైన సేవలు అందించాలి

సహకార సొసైటీల ద్వారా రైతాంగానికి మెరుగైన సేవలు అందించాలని మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. బుధవారం వల్లూరు సహకార సొసైటీ లో జరిగిన వ్యవసాయ సహకార సంఘం త్రిసభ్య కమిటీ సమావేశంలో మంత్రి సుభాష్, రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్ వేగుళ్ళ జోగేశ్వరరావు, రాష్ట్ర నీటిపారుదల అభివద్ధి సంస్థ ఛైర్మన్ వేగుళ్ల లీలాకృష్ణ పాల్గొన్నారు. అనంతరం అధ్యక్షులుగా గుత్తుల శ్రీనివాస్, సభ్యులుగా చల్లా సూర్యనారాయణ, మాత వరప్రసాద్ బాబు ప్రమాణ స్వీకారం చేశారు.

గురజాడ, ఎల్లాప్రగడకు ఘన నివాళి

ప్రజాశక్తి -దేవరపల్లి

బాలోత్సవ కమిటీ ఆధ్వర్యంలో గురువారం దేవరపల్లి హైస్కూల్‌లో గరజాడ అప్పారావు, ఎల్లాప్రగడ సుబ్బారావుకు ఘనంగా నివాళులర్పించారు. సంఘసంస్కర్త గురజాడ అప్పారావు 110వ వర్ధంతి, ప్రపంచప్రఖ్యాతి పొందిన శాస్త్రవేత్త డాక్టర్ ఎల్లాప్రగడ సుబ్బారావు 130వ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దేశభక్తి గీతాల పోటీలు మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ హైస్కూల్ విద్యార్థుల మధ్య నిర్వహించనున్నట్టు కమిటీ ప్రకటించింది. ఈ కార్యక్రమంలో బాలోత్సవ కమిటీ అధ్యక్షుడు ఉండవల్లి కృష్ణారావు, ఎంఇఒ తిరుమలదాసు, హైస్కూల్ హెచ్ఎం ఇవి సూర్యనారాయణ, ఉపాధ్యాయులు సిహెచ్.శ్రీనివాస్ పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో విగ్రహల డేటా ఆన్‌లైన్

ప్రజాశక్తి-పెరవలి

20 గ్రామ సచివాలయాల్లో గణేష్ నవరాత్రుల సందర్భంగా గణేష్ నిర్వహణ కమిటీలు మండలవ్యాప్తంగా 120 గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేసినట్టు ఎస్ఐ ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు. గణేష్ కమిటీల 9 రోజుల కార్యక్రమాలు నిమజ్జన ప్రదేశాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేశామని ఎస్ఐ తెలిపారు. ఎల్కట్టి కల్ ఎఇ డేవిడ్ నిశ్చల్ గ్రామస్థాయి లైన్‌మెన్ సహ కారంతో అవాంఛ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నామన్నారు.

కిసాన్ సెల్ చైర్మన్‌గా రామ్మోహనరావు

ప్రజాశక్తి-గోపాలపురం

వేళ్లచింతలగూడెంకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మట్టపర్తి రామ్మోహనరావు జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షునిగా నియమితులయ్యారు. ఈ మేరకు ఆలిండియా కిసాన్ సెల్ చైర్మన్ ఎంఎల్ఎ సుఖ్ పాల్ సింగ్ ఖైరా ఆమోదించిన జిల్లా కమిటీలను విజయవాడ రాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయంలో రాష్ట్ర కిసాన్ సెల్ చైర్మన్ కామన ప్రభాకారారావు ప్రకటించారని గురువారం తెలిపారు..

మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి - రామచంద్రపురం

యానం నుంచి మద్యం తరలిస్తున్న మోసే ప్రసాద్‌ను ద్రాక్షారామం గురువారం పోలీసులు అరెస్టు చేశారు. అతని కారు నుంచి 26 మద్యం బాటిల్ స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు రాజమండ్ర కి చెందిన వ్యక్తిగా పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేశామని ఎస్ఐ ఎం.లక్ష్మణ్ తెలిపారు.

అయినవిల్లి పిహెచ్‌సిలో రండి టి తాగుతూ మాట్లాడుకుందాం

ప్రజాశక్తి - అయినవిల్లి

ఉద్యోగుల డిమాండ్ల సాధన కోసం రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం కార్యక్రమాన్ని స్థానిక అయినవిల్లి ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం నందు గురువారం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల రాష్ట్ర సంఘ ప్రతినిధుల పిలుపుమేరకు ఉద్యోగుల సమస్యపై ఈ కార్యక్రమంలో ముఖ్యంగా చర్చిం చినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ కె.మల్లిబాబు, అసోసియేట్ ప్రెసిడెంట్ బి మంగాదేవి, అమలాపురం తాలూకా ప్రెసిడెంట్ పి.రామేశ్వరావు, ముమ్మిడివరం తాలూకా ప్రెసిడెంట్ జివిఎస్.ప్రసాద్ నాయుడు, అయినవిల్లి, వీరవల్లిపాలెం పిహెచ్‌సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ బి.మంగాదేవి

అన్నదాన భవన నిర్మాణానికి రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ శ్రీనివాస ప్రాంగణంలో నిర్మిస్తున్న వకుళ మాత అన్నదాన భవన నిర్మాణానికి గురువారం వసంత వాడ గ్రామానికి చెందిన కాకర్లపూడి అజయ్ కుమార్, షర్మిల దంపతులు, వారి కుటుంబ సభ్యులు రూ.1లక్ష విరాళాన్ని ఆలయ డిసి నల్లం సూర్య చక్రధరావుకు అందజేశారు. వీరికి స్వామివారి దర్శనానంతరం తీర్థ ప్రసాదాలతో పాటు స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు.

వైద్య శిబిరంలో పాల్గొన్న సిబ్బంది

గొందిలో వైద్యశిబిరం

ప్రజాశక్తి - సఖినేటిపల్లి

గొంది గ్రామంలో రామేశ్వరం పిహెచ్‌సి, మరియు 104 భవ్య హెల్త్ సర్వీస్ ఆధ్వర్యంలో 'ముక్త్ భారత్ అభియాన్ వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. ప్రధాని మోడీ భారతదేశాన్ని క్షయ వ్యాధి (టిబి) రహిత దేశంగా మార్చాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని తలపెట్టారని వైద్యాధికారి ఆర్. రాజా తెలిపారు. దీనిలో భాగంగా సుమారు 50 మంది అనుమానిత రోగుల నుంచి సాంపిల్స్ సేకరించి పరీక్షలకు పంపించారు. 104 భవ్య హెల్త్ సర్వీస్ సిబ్బందితో పాటు రామేశ్వరం పి హెచ్ సీ సిబ్బంది పాల్గొన్నారు.

రెడ్డి అనంతకుమారి బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - కొత్తపేట

విజయవాడ తాడిగడపలోని బీసీ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ కార్యాలయంలో గురువారం రెడ్డి అనంతకుమారి ఛైర్‌పర్సన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. బిసి వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సత్యనారాయణ ఐఎఎస్ అనంతకుమారిచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం, ఎంఎల్ఎలు పితాని సత్యనారాయణ, బండారు సత్యానందరావు, ఆర్‌టిసి ఛైర్మన్ కొనకళ్ళ నారాయణ, శెట్టిబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ కుడుపూడి సత్తిబాబు తదితరులు హాజరై అనంత కుమారిని సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో స్టేట్ బిసి కార్పొరేషన్ వైస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున ఐఎఎస్, బిసి కార్పొరేషన్ జనరల్ మేనేజర్ జి.భీమ శంకరరావు, పలువురు అధికారులు, మరియు రామచంద్రపురం మార్కెట్ కమిటీ ఛైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, అంబాజీపేట మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిట్టూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొని రెడ్డి అనంతకుమారికి అభినందనలు తెలియజేశారు.

IN THE COURT OF THE II ADDITIONAL SENIOR CIVIL JUDGE, KAKINADA
I.A. No.164 / 2025 in H.M.O.P. No.492 / 2024

Between:
Akula Bhavani ...Petitioner
and
Akula Srinivas ...Respondent

To: Respondent:
Akula Srinivas, S/o. Venkateswara Rao, Private Employment, D.No.3-30, Nallavari Street, Thimmapuram, Kakinada Rural.

పై నెంబరు కేసులో పిటీషనర్ రెస్పాండెంట్ అయిన మీపై వివాహము రద్దు చేయమని కోరుతూ పిటిషన్ దాఖలు చేసియున్నారు. పిటిషనర్ I.A.No.164/2025ను మీ తండ్రిగారి పేరును amend చేయమనుచు దాఖలు చేసినారు. సదరు పిటిషన్‌లో రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.**22-09-2025** సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ **10.30** ని॥లకు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేనియెడల పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

డి.సుబ్రహ్మణ్యం
వి.వి.వి.ఎస్.ఎల్. కిరణ్
ఎం.ధనుంజయరావు
అడ్వకేట్స్, సుభద్ర ఆర్కేడ్, కాకినాడ
సెల్: 9849715132

మహారాజశ్రీ రామచంద్రపురం సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
I.A.343/2025 in O.S.13/2017

Between :
గుడాల చంద్రరావు (లేటు) మరియు ఇతరులు ...పిటీషనర్స్ / వాదులు
మరియు
కేతా నాగరత్నం (లేటు) మరియు ఇతరులు ...రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

R.37: షేక్ సత్తర్ బీబీ, W/o. షేక్ నజీర్, వయస్సు 50 సం॥లు, ముస్లిం, గృహిణ, R/o. డోర్.నెం.6-48, జమిందార్ కాలనీ, రాయవరం గ్రామము మరియు మండలం, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అనపర్తి J.C.J.C.

పై నెంబర్ పిటీషన్ నందు **R.37** రెస్పాండెంట్/ప్రతివాది హాజరు నిమిత్తం **ది. 03-09-2025** వాయిదా అయ్యి ఉన్నది. కావున మీరు ఆ రోజు **ఉదయం గం. 10-30 ని॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా కానీ, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరు కాబడి మీ సంజాయిషీని తెలియజేసుకోవలెను. లేనిచో సదరు పిటీషన్‌ను మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియచేయడమైనది.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వులను అనుసరించి //

కముజు సూర్యనారాయణ
వాది తరపు అడ్వకేట్
రామచంద్రపురం. సెల్: 98493 79828
డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా.
తేది: 27-08-2025

మహారాజశ్రీ రామచంద్రపురం సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
I.A.345/2025 in O.S.13/2017

Between :
గుడాల చంద్రరావు (లేటు) మరియు ఇతరులు ...పిటీషనర్స్ / వాదులు
మరియు
కేతా నాగరత్నం (లేటు) మరియు ఇతరులు ...రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

R.37: షేక్ సత్తర్ బీబీ, W/o. షేక్ నజీర్, వయస్సు 50 సం॥లు, ముస్లిం, గృహిణ, R/o. డోర్.నెం.6-48, జమిందార్ కాలనీ, రాయవరం గ్రామము మరియు మండలం, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అనపర్తి J.C.J.C.

పై నెంబర్ పిటీషన్ నందు **R.37** రెస్పాండెంట్/ప్రతివాది హాజరు నిమిత్తం **ది. 03-09-2025** వాయిదా అయ్యి ఉన్నది. కావున మీరు ఆ రోజు **ఉదయం గం. 10-30 ని॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా కానీ, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరు కాబడి మీ సంజాయిషీని తెలియజేసుకోవలెను. లేనిచో సదరు పిటీషన్‌ను మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియచేయడమైనది.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వులను అనుసరించి //

కముజు సూర్యనారాయణ
వాది తరపు అడ్వకేట్
రామచంద్రపురం. సెల్: 98493 79828
డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా.
తేది: 27-08-2025

మహారాజశ్రీ రామచంద్రపురం సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
I.A.344/2025 in O.S.13/2017

Between :
గుడాల చంద్రరావు (లేటు) మరియు ఇతరులు ...పిటీషనర్స్ / వాదులు
మరియు
కేతా నాగరత్నం (లేటు) మరియు ఇతరులు ...రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

R.37: షేక్ సత్తర్ బీబీ, W/o. షేక్ నజీర్, వయస్సు 50 సం॥లు, ముస్లిం, గృహిణ, R/o. డోర్.నెం.6-48, జమిందార్ కాలనీ, రాయవరం గ్రామము మరియు మండలం, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అనపర్తి J.C.J.C.

పై నెంబర్ పిటీషన్ నందు **R.37** రెస్పాండెంట్/ప్రతివాది హాజరు నిమిత్తం **ది. 03-09-2025** వాయిదా అయ్యి ఉన్నది. కావున మీరు ఆ రోజు **ఉదయం గం. 10-30 ని॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా కానీ, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరు కాబడి మీ సంజాయిషీని తెలియజేసుకోవలెను. లేనిచో సదరు పిటీషన్‌ను మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియచేయడమైనది.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వులను అనుసరించి //

కముజు సూర్యనారాయణ
వాది తరపు అడ్వకేట్
రామచంద్రపురం. సెల్: 98493 79828
డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా.
తేది: 27-08-2025

మహారాజశ్రీ IXవ అదనపు జిల్లా జడ్జి కొవ్వూరు వారి కోర్టులో
I.A.No.1017/2024 in O.S.No.6/2024

Between:-
1. బత్తుల కృష్ణమూర్తి S/o కొండయ్య, హిందువు, వయస్సు 62సం॥ జంగారెడ్డిగూడెం (గ్రామం మరియు మండలం), ఏలూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్.
2. ఒరుసు హేమలత W/o శ్రీనివాసరావు, హిందువు, వయస్సు 43సం॥ మైలవరం (గ్రామం మరియు మండలం), కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్.
..పిటీషనర్లు/ప్రపోస్డ్‌పార్టీలు

తొమ్మిదేళ్ళ నాగేశ్వరరావు S/o వీరభద్రయ్య, హిందువు, న్యాయవాది, వయస్సు 56సం॥ కొవ్వూరు (గ్రామం మరియు మండలం), తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్ర ప్రదేశ్
...1వ రెస్పాండెంటు/వాది

Vs

శ్రీమతి సలాది లక్ష్మి W/o.సూర్యనారాయణ, హిందువు, గృహిణి, వయస్సు 45సం॥, సీతారామపురం(గ్రామం), జగ్గయ్యపేట (మండలం), N.T.R జిల్లా, ఆంధ్ర ప్రదేశ్
2వ రెస్పాండెంటు / ప్రతివాది

పై నంబరు పిటీషనులో పిటీషనర్లు/ప్రపోస్ట్ పార్టీలు, 1వ రేస్పాండెంటు/వాది మరియు, 2వ రేస్పాండెంటు/ప్రతివాది పై పిటీషనర్లను ప్రపోస్ట్ పార్టీలుగా జాయిన్ చేయమని పిటిషను దాఖలు చేసివున్నారు. సదరు పిటిషనులో 2వ రేస్పాండెంటు/ప్రతివాదికి శ్రీ కోర్టువారి ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను తీసుకోనకుండా కాలయాపన చేయుచునందున పిటిషనర్లు/ప్రపోస్ట్ పార్టీలు శ్రీ కోర్టు వారి ఎదుట 2వ రేస్పాండెంటు/ప్రతివాది పై అమలు జరగవలిసిన నోటిసులు పేపరు ప్రకటన ద్వార తెలియపరచమని కోరుతూ పిటిషను దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు **18-08-2025వ** సంవత్సరం తేదీన ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారు. సదరు కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం 2వ రేస్పాండెంటు/ప్రతివాదిపై ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియచేయునది ఏమనగా సదరు 2వ రేస్పాండెంటు/ప్రతివాది **ది.18-09-2025వ** సంవత్సరం తేదీన **ఉదయం10.30** గంటలకు పై కోర్టు వారి ఎదుట హాజరై అభ్యంతరములు ఏమైనా వున్నా ఎడల తెలియచేయవలేనని, లేని ఎడల 2వ రేస్పాండెంటు/ప్రతివాదిపై పరోక్షముగా తదుపరి చర్యలు శ్రీ కోర్టు వారు జరిపించవలిసి ఉండునని ఇందుమూలముగా ఈ పేపరు ప్రకటన ద్వార తెలియచేయటమైనది.

నిమ్మగడ్డ పుల్లారావు
న్యాయవాది,కొవ్వూరు
సెల్.9704399551

IN THE COURT OF THE 12TH ADDL.DISTRICT JUDGE-CUM-MACT, PRATHIPADU
M.V.O.P.No.36/2024

Between:-
తాకాసి శివ ...పిటిషనర్
మరియు
దన్నిన శేఖర్ వగైరా ...రెస్పాండెంట్లు

1st Respondent: దన్నిన శేఖర్ S/o వెంకటేశ్వరావు, వయస్సు 43సం॥లు,JCB డ్రైవర్, మట్టపల్లి వారి వీధి, సామర్లకోట.

పై నెంబరు వ్యాజ్యము నందు 1st Respondent కు కోర్టు ద్వారా ఎన్నిమార్లు సమన్లు పంపినను కోర్టు సమన్లు అమలు కాకుండా తప్పించుకొనుచున్నారు. కావున **ది.09-09-2025** తేదీ ఉదయం **10.30ని॥లకు** కోర్టు యెదుట వ్యక్తిగతంగా కాని ప్లీడరు గారి ద్వారా గాని హాజరు కావలెను. అట్లు హాజరు కాని యెడల మీ పరోక్షములో కేసు నిర్ణయింపబడును శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము తెలియపర్చుడమైనది.

జి.డి.ప్రసన్న కుమార్
అడ్వకేట్, పిఠాపురం
సెల్.9395389211

జనరల్ నోటీసు
మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడ్జ్ (సీనియర్ డివిజన్) వారి కోర్ట్ నందు
I.P.No.15/2025

Between:-
కుసునూరి సూర్యా రావు, తండ్రి.సత్యనారాయణ, ముమ్మిడివరం, ముమ్మిడివరం మండలం.
...పిటిషనర్
మరియు
R-1 యర్రంశెట్టి వెంకటేశ్వర రావు, తండ్రి లేట్ లక్ష్మణ స్వామి, R/o.D.No.4-123/4, కాశివాని తూము, ముమ్మిడివరం, ముమ్మిడివరం మండలం.
R-2 ఏడిద వీర వెంకట సత్యనారాయణ, తండ్రి (లేటు) రామమూర్తి, R/o.D.No.99, క్రాప చింతల పూడి, ముమ్మిడివరం మండలం ...రెస్పాన్డెంట్లు

ఈ ప్రకటన ద్వారా యావన్మందికి తెలియచేయునది యేమనగా పై కోర్టులో పిటిషనర్ తనను INSOLVENT గా ప్రకటించమని కోర్ట్ లో రెస్పాన్డెంట్లు పై నెంబర్ పిటిషన్ దాకలు చేసి యున్నాడు సదరు పిటిషన్ పై విచారణ నిమిత్తం **ది.01-09-2025** తేదికి వాయిదా వేసి యున్నారు కావున ఎవరికైనను ఆక్షేపణలు వున్న యెడల సదరు తేది **ది.01-09-2025** న పై కోర్ట్ వారి ఎదుట **ఉదయం10.30** నిమిషములకు స్వయంగా కాని లాయరు గారి ద్వారా కాని హాజరై తమ ఆక్షేపణలు తెలియ చేసుకోవలెను. లేని యెడల కోర్ట్ వారు విచారణ జరిపి తగు ఉత్తర్వులు ఇచ్చెదరని యింధు మూలముగా తెలియ చేయడమైనది.

(శ్రీ కోర్ట్ వారి అనుమతిన)

అమలాపురం **శ్రీ కుచ్చెర్లపాటి రామకృష్ణంరాజు**
27-08-2025. అడ్వకేట్,ముమ్మిడివరం

IN THE COURT OF THE VI ADDL. DISTRICT JUDGE, KAKINADA
Guardian O.P. No. 31 / 2025

(In the matter of custody of the monor and property belong to **Marni Mokshita**, D/o. Marni Veera Venkata Satyanarayana Murthy, aged 7 years., R/o. D.No. 5-120, Main Road, Dosakayalapalli, Korukonda Mandal, East Godavari District)

Between:
Marni Padma Sujatha, W/o. (Late) Marni Veera Venkata Satyanarayana Murthy, R/o. D.No.5-120, Main Road, Dosakayalapalli, Korukonda Mandal, E.G. Dist. ...Petitioner
and
Nil ...Resondent

పై నెంబరు పిటిషన్‌లో పిటిషనర్ గారి కుమార్తె అయిన **Marni Mokshita** మైనరు అయినందున పిటిషనర్ Marni Padma Sujatha గార్డియన్ అయి ఉండి, సదరు మైనరు యొక్క చదువు మరియు ఇతర ఖర్చుల నిమిత్తం ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థిని అమ్ముట కొరకు పై కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. కావున ఈ క్రింది తెల్పిన ఆస్థి విక్రయం గురించి ఎవరికైనా, ఏ విధమైన ఆక్షేపణలు లేదా అభ్యంతరములు ఉన్న యెడల ది.**16-09-2025** తేదీకి పైన తెల్పిన కోర్టులో ఉ॥ **10.30** ని॥లకు హాజరయి ఆక్షేపణలు తెలియజేయవలెను.

SCHEDULE: Erstwhile East Godavari District, present Kakinada District, Biccavolu Sub-Registry, Pedapudi Mandal, Chinthapalli Gram Panchayat, Chintapalli Village zeroyathi wet land situated full extent of 0.12 ents in S.No.47/9, full extent of Ac.0.10 cents in S.No.47/11 and full extent of Ac.0.73 cents situated in S.No.50/5 total extent of Ac.0.95 cents is in single block with all easementary rights, common ways and water sources etc.

(The lands situated in the respective survey numbers are in full extent and the specific boundaries are not necessary)

MANDA RAJA REDDY, T.VENKATA REDDY Advocates
Sri Nilayam, Mandavari Street, Gollalamamidada, Cell: 9441149822